తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
9 జూలై 2025
పేజీలు : 08



# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం లక్ష్యం

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**బొంరాస్ పేట,జూలై 8(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆ దిశగా మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సెర్ప్ సీఈఓ దివ్య ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిపిఎం నర్సింలు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బ్యాంకు లోన్లు, శ్రీనిధి లోన్లు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టించడం వంటి పనుల్లో మహిళా సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సంఘంలో లేని మహిళలతో కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం,15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసును ఆడపిల్లలతో కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి సునీత, ఏపీఎం సాయన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సీసీలు రాంచంద్రయ్య, సంజీవ్, భీమప్ప, సునీత పాల్గొన్నారు.



# బోనమెత్తిన డిప్యూటీ మేయర్

## అమ్మవారి ఆశీస్సులు పొందిన మోతె శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 08 (జనంసాక్షి)
టీజేపీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి పాల్గొన్నారు. లోవర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాలకట్ట మైసమ్మ అమ్మవారికి టీజేపీసీ యూనియన్ తరఫున డిప్యూటీ మేయర్ భక్తిపూర్వకంగా బోనం సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం సాంప్రదాయాలకు, జానపద కళలకు నెలవుగా నిలుస్తోంది. బోనాల పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగ. యువత తరాలు ఈ పండుగలో భాగస్వామ్యం కావడం అభినందనీయం," అని పేర్కొన్నారు.



# కాప్రా డివిజన్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణదారులకు అండగా అధికార పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు



# వైఎస్‌కు డిప్యూటీ మేయర్ నివాళి

**హైదరాబాద్, జూలై 08 (జనంసాక్షి) :** దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పంజాగుట్ట చౌరస్తాలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రజల మనసుల్లో చెరిగిపోని ముద్ర వేశారు. ఆయన పాలనలో సామాన్యులకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని తెలిపారు.



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ జూలై 8 ( జనం సాక్షి) :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. షాపూర్ నగర్ చౌరస్తాలో.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు పాదయాత్రతో వెళ్లి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రజల వరంగా మారయ్యి అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణం లాంటి పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉంటే ఓ మాట పాలక పక్షంలో మరో మాట

## నీకు ఇది తగునా ముఖ్యమంత్రి - సిపిఎం







# ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

### సేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జులై 08(జనంసాక్షి):** జూలై 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చిరస్మరణీయ నేతగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం. ఆయన ఆలోచనలు, సేవా దృక్పథం ప్రజల హృదయాల్లో ఇప్పటికీ అమరంగా ఉన్నాయి. ప్రజాహితానికి ప్రాధాన్యత ఇచ్చి, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు వంటి సామాన్యుల భవిష్యత్తును మెరుగుపరచేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.
జీవిత ప్రస్థానం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 1949 జూలై 8న కడప జిల్లా పులివెందులలో జన్మించారు. వైద్య విద్యలో పట్టా సాధించినా, ప్రజాసేవ పట్ల ఉన్న మక్కువ ఆయనను రాజకీయాల్లోకి నడిపించింది. 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.సంక్షేమ మార్గదర్శి ఆయన ముఖ్యమంత్రి అయిన 2004–2009 మధ్య కాలంలోఆరోగ్యశ్రీ, పవర్‌లూ విత్ ఫ్రీ వైద్య సేవలు, ఇంద్రమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్ మెంట్,రైతు ఫ్రీ పవర్, పెన్షన్‌లు, జల యజ్ఞం లాంటి అనేక ప్రజాహిత పథకాలు అమలు చేశారు. ప్రజల హృదయాలలో జీవించి ఉన్న నాయకుడు అదే ప్రజల మద్దతుతో ఆయన తిరుగులేని ప్రజానాయకుడిగా ఎదిగారు. నడకలో ప్రజల మనసు గెలవాలనే లక్ష్యంతో చేసిన పాదయాత్ర ద్వారా ఆయన ప్రజల బాధలు నేరుగా విన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా జరిగింది. ఆయన ఆత్మ స్థిరమైన మార్గదర్శకంగా: 2009 సెప్టెంబర్ 2న, హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ గారు మరణించినప్పటికీ, ఆయన కలలు, ఆలోచనలు, సేవా లక్ష్యాలు ఇప్పటికీ ఎన్నో జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ వైఎస్సార్ కుటుంబం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తోంది.
ఈరోజు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ సంకల్పించుకోవాలి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, బండి రమేష్ టీ.పీ.సి.సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల దేశాల్ ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, సంజీవరావు, యాదగిరి, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సునీల్ యాదవ్, అస్మత్ బై, పులి శివ గౌడ్,బచ్చు రాజేశ్వరరావు, గంధం రాజు, బచ్చు మళ్ళీ, గోవింద్ గౌడ్, అలీ, శంకర్, రేష్మ, సంధ్య, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు, చిటకూరు కృష్ణ, మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

**బోడుప్పల్-జనంసాక్షి**



విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో మంగళవారం ఆమె మాట్లాడుతూ అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ఈ నెల 11న సాయం త్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 11 శు క్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, ఎల్బీనగర్, అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం, అనంతరం అరుణా చల శివ దర్శనం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ నెల 13 ఆదివారం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి చేరుకుంటుందని ఆమే పేర్కొన్నారు. ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900, పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆమె తెలిపారు. ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శనసౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా గాని, చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు. 35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె తెలిపారు. సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు. వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ 789308843, అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

## భూభారతి దరఖాస్తులపై ఆరా

### త్వరగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు

**మేడ్చల్ జూలై 08 (జనంసాక్షి) :** ఆన్‌లైన్ ద్వారా భూభారతిలో వచ్చిన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మేడ్చల్ తహాసీల్దారును ఆదేశించారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదుస్సులు, మీ సేవా సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ.. రెవెన్యూ సదుస్సులలో తీసుకున్న దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, అందులో ఎన్ని పరిష్కరించారని ఎంఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీచేసే సర్టిఫికెట్ల గురించి ఆరాతీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. కార్యాలయ ఫైళ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంఆర్ఓ భూపాల్, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్, జనం సాక్షి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డివిజన్.1, క్రాంతినగర్‌లో మంగళవారం సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించి న కుతుబుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి. ఇటీవల క్రాంతి నగర్ లో రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందు లకు గురి అవుతుండడంతో కాలనీ వాసులు నియోజక వర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరడంతో వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణా నికి మంజూరు చేయించడం జరిగింది. ఈ మేరకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి ని బస్తి వాసులు శాలువాతో సత్కరించి సమస్య పరిష్కరించినం దుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జీ.వి .రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గ రెడ్డి, రాజసుర, శ్రీధర్, సురేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




### యాచారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

#### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జులై 8 (జనం సాక్షి)** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని యాచారంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కలపల్లి,నందివనపర్తి,సింగారం, అయ్యవారిగూడ, యాచారం గ్రామాలలో 1 కోటి 89 లక్షలతో సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ,గ్రామపంచాయతీ బిల్డింగు పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపో యాయని, ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి గృహజ్యోతి, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అందజేయనున్నట్లు తెలిపారు.

## పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్ఆర్

### ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల,జూలై 08 (జనంసాక్షి)** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో షాబాద్ చౌరస్తాలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని, వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, డ్రిప్ ఇరిగేషన్ పై 90% సబ్సిడి, రైతులకు ఏక కాలంలో రూ.లక్ష రుణమాఫీ,104,108 అత్యవసర వైద్య ద్సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైస్ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పామేన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, బురాన్ సురేష్, ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలి

- జూలై 9 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
- తాండూర్ మున్సిపల్ కార్మికులు కమిషనర్ కు సమ్మె నోటీస్
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్



**తాండూరు జులై 8 (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మె జూలై 9న కార్మికులు జయప్రదం చేయాలని మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షుడు నర్సింములు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలనిడిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ దుకాణాల మరియు స్థాపన లా చట్టం 1988, సెక్షన్ 16,17 లను 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.ఇంతో ,అంతో కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ,ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ, ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని. అలాగే అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ మున్సిపల్ వర్కర్స్ ని పర్మినెంట్ చేయాలని తాండూరు పట్టణంలో కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ,పని భారాని తగ్గించాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు మల్కయ్య, సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రకాష్ , ఏఐటియుసి నాయకులు అశోక్ ,రమేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ జూలై 08 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.మంగళవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్‌లో ఉప్పల్ డీసీ ఆంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. దేవేందర్ నగర్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ , స్ట్రీట్ లైట్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 31న మహంకాళి బోనాలు



**ఉప్పల్ జూలై 08 (జనంసాక్షి):** ఉప్పల్ మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖలోని ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను నిర్వహించాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు.

# మహానేత వైఎస్ఆర్

- గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్..



**షాబాద్, జులై 08 (జనంసాక్షి):** రైతు బంధువుగా, ప్రజల ఆశయ సాధనకు నిలిచిన మహానేత వైఎస్ఆర్ అని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైయస్సార్ అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోయాయి అని అన్నారు. 108, 104 లాంటి సేవలను ప్రవేశపెట్టి పేద, మధ్యతరగతి ప్రాణాలు కాపాడిన నాయకుడు వైయస్సార్ అని అన్నారు. పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకొని ఆదిశగా ప్రభుత్వ పథకాలు అందించిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, మల్లేష్, సోలిపేట మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల స్వామి, ఎండి అన్వర్, గౌరీశ్వర్ ముదిరాజ్, శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, మహమ్మద్ అహ్మద్ జానీ, మల్లేష్, మహేష్, సదానందం, అంజి పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర నేత ఆందోజు రవీంద్ర చారి పిలుపు



**అబ్దుల్లాపూర్ మెట్, జూలై 8 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వాటి నిరసనగా జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి ప్రజలను, కార్మికులను కోరారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "కార్మికులను పర్మినెంట్ చేయాలి, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి. పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకురావాలి. విధానాలను రద్దు చేయాలి. స్కీన్ వర్కర్లకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాటిట్యూటీ, రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇవ్వాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలి" అని కోరారు. విభిన్న కార్మిక సంఘాల పిలుపు మేరకు, ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిపిఐ, ఇతర కార్మిక సంఘాల ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కేతరాజు నర్సింహా, బిఒసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, సుధాకర్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు పురాతన విద్య కళరిపయట్టు

- మార్షల్స్ ఆర్ట్స్ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**కొడంగల్ ,జూలై 08 (జనంసాక్షి):** భారతదేశపు పురాతన విద్య కళరిపయట్టు కళరి అంటే పాఠశాల లేదా వ్యాయామశాల అని అర్థం. పయట్టు అంటే యుద్ధం, వ్యాయామం లేదా కఠిన శ్రమతో కూడిన పని అని అర్థం. కలరిపయట్టు మార్షల్ ఆర్ట్స్ యొక్క తల్లి అనే బిరుదును పొందింది .పోరాట శైలులు అనాది కాలం నుండి ఉన్నాయి. కానీ యుద్ధ కళ మరియు పోరాట శైలి మధ్య వ్యత్యాసం స్వీయ-క్రమశిక్షణ, గౌరవం మరియు గొప్ప ఆధ్యాత్మిక శక్తితో బలమైన సంబంధంపై దృష్టి పెట్టడం. కళరిపయట్టు ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన యుద్ధ క్రీడగా అభివర్ణిస్తారు. ఇది భారతదేశపు నైరుతి తీరంలో 3వ శతాబ్దంలో ఉద్భవించిన ఒక భారతీయ యుద్ధ కళ. పురాతన విద్యలను మరల వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కొడంగల్ పట్టణం ప్రాచుర్యం పొందింది. ఈ కళరిపయట్టు వివిధ భంగిమలను శిక్షణనిస్తూ రమేష్ గుర్తింపు పొందాడు. ఇటీవల ఈ-టీవీ వారు హైద్రాబాద్ లో నిర్వహించిన మార్షల్స్ ఆర్ట్స్ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబర్చారు.ఈ-టీవీ షోలో ప్రతిభ కనబరిచిన ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి అభినందించి,వారికి శిక్షణానందిస్తున్న గురువార్యులు రమేష్ సన్మానించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**కొడంగల్ ,జులై 08(జనంసాక్షి):** కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ పార్టీ నాయకులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా బిఎల్ఓలను నియమించుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి.విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ బాలరాం నాయక్ ,ఎలక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ అనిత,వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,షూస్ పంపిణీ



**యాచారం, జులై 8 (జనంసాక్షి):** యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో కోడూరు ధీరజ్ ,సంతని దీప్తి వారి సహకారంతో ఛత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ పంపిణీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలకు ఎలాంటి సహకారాలైనా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యన భోజనం చేసిన మండల్ అధ్యక్షుడురాజు



**జిల్లేడు చౌదరి గూడ(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ఉన్నంత పాఠశాల విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం పాఠశాల తెరిచే ప్రారంభంలోనే విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు,అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత. ఉపాధ్యాయ బృందం.సీనియర్ నాయకుడు రవి.తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన



**హయత్ నగర్, జులై 08 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్లోని బంజారా కాలనీలో బంజారా సోదరుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా కాలనీ వాసులు బాలు, భరత్, గోపాల్, పాండు గోవర్ధన్, పంతు, రాజు, కాశీరాం, బిక్కు, మోహన్, కిరణ్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**బొంరాస్ పేట,జూలై 8(జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మంగళవారం వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడి మధ్యాహ్న భోజన నాణ్యత వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఆయన వెంట తహసిల్దార్ పద్మావతి,మండల పంచాయతీ పాఠశాల మధ్యాహ్న భోజన ఇంచార్జి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 8(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి డివిజన్ 1 క్రాంతి నగర్ లో చేపట్టిన సిసి రోడ్డు పనులకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కాలనీవాసులు రోడ్లు పూర్తిగా ధ్వంసం అ య్యాయని తనకు సమాచారం అందించగానే వెంటనే స్పందించి కార్పొరే షన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు పనులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కొలను వీరేందర్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జీవి రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉంటే ఓ మాట

- పాలక పక్షంలో మరో మాట
- నీకు ఇది తగునా ముఖ్యమంత్రి – సిపిఎం



**శేరిలింగంపల్లి, జులై 08 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం బసవతారక నగర్ బాధితుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరిని అనుసరిస్తూ నిరుపేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం బసవతారక నగర్ బాధితులతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించారు. అనంతరం బాధితులతో కలిసి ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సిపిఎం రాష్ట్ర నాయకులు డీజే నర్సింగ్ రావుతో కలిసి మాట్లాడుతూ గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు దశాబ్దాలుగా ఆవాసం ఏర్పరచుకొని నివసిస్తున్న బసవతారకం నగర్ నిరుపేదలను ఉన్నపలంగా ఇళ్లను ఖాళీ చేయించి పోలీసు జులుముతో సదరు స్థలాన్ని కబ్జాలోకి తీసుకున్నప్పుడు నాటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి బసవతారక నగర్ బాధితుల కోసం ఎంతో ఆవేశంగా మాట్లాడడం జరిగిందని, ఏదిఏమైనా బసవతారక నగర్ ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేంత వరకు తోడుంటానని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తర్వాత నాటి హామీని తుంగలో తొక్కి ప్రస్తుతం సదరు విలువైన స్థలాన్ని పెత్తందారులకు కట్టబెట్టడానికి కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బసవతారక నగర్ వాసులకు ఇళ్లపట్టాలను అన్ని మౌలిక వసతులను సమకూర్చుతామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి తీరా అధికారం చేతిలోకి రాగానే వంకర బుద్ధిని చూపిస్తూ అమాయకుల నోర్లు కొట్టి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తుండడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే బసవతారక నగర్‌లో నివసించే కొందరి మభ్యపెట్టి కొంత మొత్తం డబ్బులు అందజేసి వారిని అక్కడ నుంచి పంపించి, డబ్బులకు లొంగని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా వారి స్థలాలను లాక్కోవడానికి దిక్కుమాలిన చర్యలకు కోరుకుంటున్నా ముఖ్యమంత్రికి పోయేకాలం దగ్గర పడిందని, ప్రజల ఆదరణ లేని ప్రభుత్వాలు కుప్పకూలిన సందర్భాలు కోకొల్లలని వారు హెచ్చరించారు. పేదలకు న్యాయం అందించాల్సిన రెవెన్యూ అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై బసవతారక నగర్ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ బలవంతంగా అక్కడి నుండి వెళ్లగొట్టడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారని, ఇది ఎంత మాత్రమూ సమంజసం కాదని వారు దుమ్మెత్తి పోశారు. బసవతారక నగర్ ప్రాంతం ప్రభుత్వ స్థలం అని, సాక్షాత్తు కలెక్టర్ దానిని రూఢీ చేసిన దరిమిలా సుప్రీంకోర్టులో కేసు ఉండగానే రాజకీయం ముసుగులో కొంతమంది దళారులు బసవతారక నగర్ వాసులను బలవంతంగా వారి ఆధీనంలోకి తీసుకుంటూ స్థలాన్ని ఖాళీ చేయకుంటే ఎక్కడా దిక్కు ఉండదని, తాము ఇచ్చే పావలో, పరకో తీసుకొని వెళ్ళిపోవాలని బహిరంగంగా హెచ్చరికలు జారీ చేస్తుండడం గూండాయిజాన్ని తలపిస్తుందని సిపిఎం నేత జాన్ వెస్లీ ఆరోపించారు. దాదాపు 40 సంవత్సరాలుగా నిరుపేదలు ఆశ్రయం పొందుతున్న బసవతారక నగర్ ప్రైవేట్ స్థలమని కొందరు భూకబ్జాదారులు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారని, అది ప్రైవేటు స్థలమైనా న్యాయవ్యవస్థలో ఉన్న సమీకరణాల ప్రకారం అది నిరుపేదలకే చెందుతుందని, ఇప్పటికి చేసింది చాలని, ఇక ముందు ఏం చేసినా ఊరుకోబోమని, ఇతర వామపక్ష పార్టీ నాయకులు, విపక్షాలు, శేరిలింగంపల్లి ప్రజలతో కలిసి భారీ ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఎం కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి. శోభన్, నాయకులు డి జగదీష్ కే కృష్ణ కే శ్రీనివాస్ వరుణ్, అనిల్, శ్రీనివాస్, జంగయ్య, శివుడు పాల్గొన్నారు.

# ఆలయ అభివృదికి రూ.5 లక్షల నిధులు మంజూరు

- తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు జులై 8(జనంసాక్షి):** ఆలయ పరిసర ప్రాంతా అబివృద్ధికి రూ. 5 లక్షల నిధులు తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మంజూరు చేశారు.పెద్దేముల్ మండల్ గాజీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గాజీపూర్ నారాయణ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో కలిసి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి దేవాలయం కు కావలసిన మౌలిక సదుపాయాలకు గాను రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ నిధులతో ముందుగా దేవాలయ పరిసరాల్లో సిసి రోడ్లు నిర్మించుకోవాలని సూచించారు.అలాగే మిగతా అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మరో దఫాగా సమాకురుస్తానని హామీ ఇచ్చారు. గతంలో గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు ఇచ్చానని గుర్తు చేశారు.అదేవిధంగా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన బక్క ఇంద్రారెడ్డి కుటుంబానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయా నిది ద్వారా మంజూరైన చెక్కును మహేందర్ రెడ్డి అందించారు. గతంలో బక్క ఇంద్రారెడ్డి కుమారుడు ధనుష్ రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ఆయనకు మంజూరైన 40,000 చెక్కును అందించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఘాజిపూర్ నారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆయనతో ఉన్నారు.

# పోచమ్మ కాలనీలో బోనాలు ఘనంగా నిర్వహిస్తాం

- మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, జులై8 (జనంసాక్షి):** ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహిస్తామని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీలోని పోచమ్మ కాలనీలోని పోచమ్మ దేవాలయ ప్రహరీ నిర్మాణ పనులు, నేల పనులను ఆయన దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఈనెల 20న బోనాల పండుగ తో మణికొండ గ్రామము మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు వచ్చే తరుణం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయం వద్ద అన్ని ఏర్పాట్ల ను జరిపిస్తున్నామన్నారు. అలాగే బోనాల మరుసటి రోజు అమ్మవారి ఫలహా రబండి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా అభివృద్ధి పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబం ధిత కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షులు బి.రవికాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరు బీరప్ప పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత డాక్టర్ వైయస్సార్

- తలకొండపల్లిలో ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి జూలై 08(జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అందించిన సంక్షేమ పథకాలు నేటికీ అమలవుతున్న తీరు తన పరిపాలనకు గొప్ప నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మండల పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకుల ఆధ్వర్యంలో కేకును కోసి నాయకులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తీసుకువచ్చిన మహానేత వైయస్సార్ అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కొరకు ఉచిత కరెంటు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఫీజు రీయంబర్స్మెంట్,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు,జల యజ్ఞం,వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను అందించి ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నేత వైయస్సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ అజీమ్,మాజీ ఎంపీటీసీలు దాసరి యాదయ్య,రాములు,నాయకులు రవీందర్ యాదవ్,డేవిడ్,పబ్బ వెంకటయ్య,జనార్దన్ రెడ్డి,చెన్నకేశవులు, ఆరిఫ్,నరేష్, రాజేందర్ నాయక్,బొల్లా యాదగిరి,పాండు, పోతుగంటి గణేష్,మల్లేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కు ప్రైమరీ స్కూల్ మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం
- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

**ఉప్పల్ జూలై 08 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవు. ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి గారిదృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు.దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రఫీక్, లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి.స్వామి, కి.స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్, సునీత, మధు నాయక్, లక్ష్మణ్, ఆదిల్, అక్రమ్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కోసమే మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పై విమర్శలు



**మర్పల్లి జూలై 08 (జనంసాక్షి) :** మాజీ జడ్పీటీసీ మధుకర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పై విమర్శలు చేస్తున్నారని మాజీ జెడ్పిటిసి మధుకర్ అన్నారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ స్థాయిని మించి మాట్లాడుతున్నారని, మీ స్థాయి ఏంటో మండల ప్రజలకు తెలుసని మీ భాషను చూసి మీ కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడు తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి మీరు దెయ్యాల కు వేదాలు వెల్లించినట్లు ఉందన్నారు. ప్రతిపక్ష నాయకులపై ఎన్ని విమర్శలు చేసినా మిమ్మల్ని కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ప్రతిపక్ష నాయకులపై విమర్శలు ఆపి మండల అభివృద్ధికి కృషి చేయాలని వారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నేటికీ 18 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను పూర్తిగా మర్చిపోయారని, ఇకనైనా ఇచ్చిన హామీలపై దృష్టి సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ మిత్ర, మధుకర్, మాజీ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్, జులై 08(జనంసాక్షి):** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన మేలు గురించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో కాంగ్రెస్ ప్రభుత్వంతో బహిరంగ చర్చకు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా షాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం షాబాద్ మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమరబండ మాజీ సర్పంచ్ ఏషాల చంద్రశేఖర్,ఏల్కొండ గూడ మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, షాబాద్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి ఇమ్రాన్, మండల పార్టీ అధ్యక్షులు గూడూరు నర్సింగరావుతో కలిసి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలంగాణ భవనకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ కాలం చెల్లి రోజులు దగ్గరపడ్డాయి అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పాడిపంట ఎంతో పచ్చగా ఉందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల గోస మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్ జులై 8 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ డబుల్ బెడ్రూమ్స్ గృహ సముదాయం ఆవరణలో మెడివిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడివిజన్ హాస్పిటల్ డాక్టర్ రీనా, డబుల్ బెడ్ రూమ్స్ గృహ సముదాయ అధ్యక్షులు థాదుల వేణు, ప్రధాన కార్యదర్శి ఎస్కే వలి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రీనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సలహాల మేరకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ఇలాంటి ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భం గా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్, మండల కేంద్రం శామీర్ పేట్లో కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,రామాలయం చైర్మన్,ధర్మకర్తలు,తూంకుంట మున్సిపల్ పరిధి లోని మాజీ కౌన్సిలర్లు,పోటి చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, బంధ సంఘాల అధ్యక్షులు, పాల్గొన్ని మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థా నంచైర్మన్ పెండం లక్ష్మీనారాయణ ,ధర్మకర్తలు ఎల్లేంకి భారతి ,నానిగళ్ళ హరిగోపాల్ ,గుడిసేని హరికృష్ణ ,తూంకుంట జగదీష్ గౌడ్ ,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ ,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన ,కార్యదర్శి తిగ్గుళ్ళ మురళి, పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఐదుగురు



**పెద్దెముల్ జులై 08 (జనంసాక్షి):** పెద్దెముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోట్లపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఎదురుగా గల పశువుల పాకలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను, నమ్మదగిన సమాచారంతో పెద్దెముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్, వారి సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులనుఅదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7230 రూపాయల నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం పెద్దెముల్ పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


## హైదర్గూడలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా



రాజేంద్రనగర్, జూలై8 (జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం హైదర్గూడలో ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ప్రజావసరాలకు ఉద్దేశించిన 1094 గజాల స్థలాన్ని కబ్జాల చెర నుంచి హైడ్రా విడిపించింది. హైదర్గూడలో ఏజీ ఆఫీసు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాళ్ళు 2001లో నలందనగర్ కాలనీ పేరిట లేఔట్ వేశారు. అప్పట్లో హుడా అనుమతి పొందిన లే ఔట్ యిది. ఇందుకోసం భూమిని అమ్మిన వారే పక్కన ఉన్న వాళ్ల సొంత భూమిలో భాగమని పేర్కొంటూ నలందనగర్‌కు చెందిన 1004 గజాల స్థలాన్ని కబ్జా చేసారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన మా స్థలం కబ్జా అయ్యి దాంతో నలందనగర్ కాలనీ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేసారు. పూర్తి స్థాయిలో సంబంధిత అధికారులతో విచారణ జరిపించిన హైడ్రా 1094 గజాల స్థలం నలందనగర్ కు చెందినదిగా గుర్తించింది. దీంతో మంగళ వారం అక్కడ ఉన్న ప్రహరీని.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డు ను తొలగించింది. ఈ క్రమంలో ఆక్రమణకు పాల్పడినవారు జెసిబి కి అడ్డుపడి, అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనకు దిగారు. రాజేంద్ర నగర్ పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపులోకి తీసుకున్నారు. పార్కు తో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంలో అధికారులు బోర్డు పోతారు.దీంతో నలందనగర్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరలో పరిశీలించి పూర్తి చేస్తాం


- మోమిన్ పేట తహసిల్దార్ ఎస్ రవీందర్



మోమిన్ పేట జూలై 8 (జనంసాక్షి): మోమిన్ పేట మండల పరిధిలోని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సు లో వివిధ గ్రామాల రైతుల నుండి 1018 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించామని వాటిని త్వరలో గ్రామస్థాయిలో విచారణ జరిపి లబ్ధిదారులు అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మోమిన్ పేట తహసిల్దార్ ఎస్ రవీందర్ తెలిపారు. మంగళ వారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భూభారతి భాగంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుదా రులే నేరుగా కార్యాలయానికి రప్పించి రైతులకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు రైతులు మధ్యవర్తులను దళారులను ఆశ్రయించకుండా స్వయంగా లబ్ధిదారులే కార్యాలయానికి వచ్చి తమ పనులు చేసుకో ఆయన చూపించారు కుల ధ్రువీకరణ ఆదా య ధ్రువీకరణ జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకొని కార్యా లయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు పరిశీలించి రెండు మూడు రోజుల్లో లబ్ధిదారులకు అందజేస్తామ న్నారు దళారులను డబ్బులు వృధా చేసుకోవద్దని రైతులను సూచించారు.

## బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

- వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



బొంరాస్ పేట,జూలై 8(జనంసాక్షి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దుద్యాల,బొంరాస్ పేట మండలాల పరిధిలోని బిఎల్ఓలకు, పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణ తరగతులను పరిశీలించిన వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు పద్మావతి,కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి నిర్ణయం

- ల్యాండ్ పూలింగ్ ద్వారా ఆర్థిక ప్రగతికి మార్గం సుగమం
- ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కలెక్టర్ కు ఉత్తర్వులు జారీ
- ఫలించిన వజ్రేష్ యాదవ్ వ్యూహం



బోడుప్పల్ జూలై 8 (జనంసాక్షి):ఎండ్ల తరబడి నిరీక్షిస్తున్న బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 60 దళితుల కుటుంబాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయంతో వెలుగులు నిండాయి. బోడుప్పల్ సర్వే నెంబరు 63/2 నుండి 63/25 లోని 336 ఎకరాలా భూమి నాడు సాగు చేసుకుని జీవనం సాధించేందుకు నాడు ఇందిరమ్మ భూమి పంపిణీ చేశారు. నేడు కాలం మారింది గ్రామం నగరంగా రూపాంతరం చెందింది. వ్యవసాయం చేసే వీలు లేదు కావునా సదరు దళితుల భూమి ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎకరానికి 600 గజాల చొప్పున ఇచ్చేలా సర్కారు చెప్పడంతో ఆ రైతులు స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారానే మా రైతుల కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేసిన కృషి మరువలేనిదని ఆయనను కొనియాడారు.మంగళవారం నాడు భూ యజమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరో పదిహేను రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల మేరకు ప్రతిరైతుకు భూ యాజమాన్యం హక్కులకు సంబంధించిన పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాపోలు ఉపేందర్, మాజీ కార్పొరేటర్ చీరల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరాల జంగయ్య, దానగళ్ల యాదగిరి, రాపోలు రామస్వామి పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత




శంకర్ పల్లి జూలై 08(జనంసాక్షి): అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్న సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్,రాజేంద్రనగర్ ఎస్ఓటి ఇన్స్పెక్టర్ అంజయ్య, మోకిలా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు తో కలిసి సాయంత్రం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు,మోకిలా పోలీసులు సంయుక్తంగా దాడి చేసి గంజాయి తో పాటు నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 38 కిలోల గంజాయి ఐదు మొబైల్ ఫోన్లు,2000 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లాకు చెందిన ప్రదీప్ వద్ద కొనుగోలు చేసి నలుగురు వ్యక్తులు దశరథ్ప్రధాన్, సీబానహక్, నిల్లుమండల్, సాగర్సా స్మాల్ లను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ కు పంపిస్తామని తెలిపారు. గంజాయి రవాణా చేసిన కొనుగోలు వినియోగించిన మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్ గాని 1908 టోల్ ఫ్రీ నెంబర్ గాని సమాచారం ఇవ్వాలని ఏసీపీ రమణ గౌడ్ తెలిపారు.విలేకరుల సమావేశంలో మోకిలా ఎస్సై కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



మొయినాబాద్ జూలై 08(జనంసాక్షి): యెన్నెపల్లి రైతులకు నష్టపరిహారం తేల్చకుండా వారి భూములు తీసుకోవడం సరైంది కాదు సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్నెపల్లి వార్డ్ రెవెన్యూలో సర్వేనెంబర్ 180లో 99.14 ఎకరాల భూమి ప్రభుత్వం గోశాలకు కేటాయిస్తూ సర్కులర్ జారీ చేసి భూమి పూజ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం యెన్నెపల్లి రైతుల భూములకు ఎలాం టి నష్టపరిహారం తేల్చకుండా భూమి పూజ చేయడం సరైనది కాదు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కేంద్రంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి, లేదా రైతుల కోరుతున్న విధంగా నష్టపరిహారాన్ని తేల్చి తర్వాత రైతుల భూములు తీసుకోవాలని అన్నారు, తరతరాలుగా ఆ భూములలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సిపిఎం పార్టీ ఎర్రజెండా ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి నష్టపరిహారం తేల్చకుండా ఆ భూముల జోలికి రావద్దని విజ్ఞప్తి చేశారు యెన్నె పల్లి రైతులకు నష్టపరిహారం వచ్చేంతవరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆ భూమి సాగు చేసుకుంటున్నా వారందరూ దళితులు బడుగు బలహీన వర్గాల కు చెందిన వారే కాబట్టి ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం వారికి మేలు జరిగేటట్లు నష్టపరి హారాన్ని వెంటనే తేల్చాలని డిమాండ్ చేశారు,పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హె చ్చరించారు,ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సిపిఎం నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహిస్తాం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్



రాజేంద్రనగర్,జూలై8(జనంసాక్షి): ఆషాఢ మాస బోనాలను నార్సింగ్ గ్రామం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రామంలోని పోచమ్మ దేవాలయల వద్ద దేవాలయ అలంకరణ పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగ్‌లో జులై 17న జరగనున్న బోనాల పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందామని, అమ్మ వారికి ప్రీతిపాత్రమైన ఆషాడం మాసంలో భక్తులు సమర్పించే బోనాలు, మరుసటి రోజు తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను జరిపిస్తున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి కిరణ్ , కొల్లూరు కైలాష్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.